తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
27 జూన్ 2024
పేజీలు : 08

- సెల్లార్‌లలో వ్యాపార సముదాయాలు
- టౌన్ ప్లానింగ్, ఎన్ఫోర్స్ మెంట్ సమన్వయ లోపంతో చెలరేగిపోతున్న అక్రమ నిర్మాణాదారులు

# ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు




## నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్థులు

**హైదరాబాద్ సిటీ, జూన్ 26 (జనంసాక్షి):** నిరంతరం రద్దీగా ఉండే ప్రధాన రహదారుల పక్కనే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక అంతస్తుల భవన నిర్మాణాలు,అక్రమ సెల్లార్ లు వేయడం,వెంటనే వాటికి రంగులు వేయడంతో పాటు వాటిని వ్యాపార సముదాయాలుగా కూడా మార్చేసారు.

ఓల్డ్ అల్వాల్ ఐజీ స్టాచ్యు వద్ద సెల్లార్‌తో కూడిన అక్రమ నిర్మాణం




శ్రీ సాయి నగర్ కాలనీ ఐజీ స్టాచ్యు నుండి సుచిత్ర వెళ్లే దారిలో

### సమన్వయ లోపమే కారణమా...?

టౌన్ ప్లానింగ్ వారికి ఎన్ఫోర్స్ మెంట్ వారికి సమన్వయ లోపమే కారణంగా కనపడుతుంది.అక్రమ నిర్మాణాల విషయంలో నోటీసులు ఇచ్చి కూల్చివేతల కోసం ఎన్ఫోర్స్ మెంట్ వారికి పంపించాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ వారిది. కూల్చివేతలు ఎన్ఫోర్స్ మెంట్ వారు చేపట్టాల్సి ఉంటుంది. ఎన్ఫోర్స్ మెంట్ వారి ఆలస్యంతో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు జరగడం లేదని మున్సిపల్ అధికారులు వాపోతున్నారు. జీహెచ్ఎంసి లోని 30 సర్కిళ్లల్లో అన్ని టౌన్ ప్లానింగ్ , ఎన్ఫోర్స్ మెంట్ వారి సమన్వయంతోనే ఇలా అన్ని సర్కిళ్లల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

4

- విద్యా హక్కు చట్టం అమల్లో తేవాలి.
- విద్యాశాఖ మంత్రినీ నియమించాలి
- తాండూర్ పట్టణంలో ఎబివిపి ఆధ్వర్యంలో బంద్ విజయవంతం
- ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు నర్సింలు



## గ్రీన్ హిల్స్ కాలనీలో సమస్యలను పరిష్కరిస్తా

**సొంత నిధులతో బోరును వేయించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి**

**మహేశ్వరం,జూన్ 26 (జనం సాక్షి)** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ పార్కులో నీటి కొరత సమస్యను గుర్తించి వెంటనే తన సొంత నిధులతో బోరును వేయించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి , మోటార్ ను అందించిన గ్రీన్ హిల్స్ కాలనీ నివాసి రాఘవులు గుప్తా.ఈ సందర్భంగా వారిరువురికి కాలనీ వాసులు సిహెచ్ . పుష్పలత రెడ్డి ముప్పిడి లింగస్వామి గౌడ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి, రేగట్టే నరసింహారెడ్డి, వెంకటేశ్వరరావు, దయాకర్ రెడ్డి, రఘువీర్, సంగీత శ్రీనివాస్, బాలకృష్ణ, నరసింహ యాదవ్, సుధాకర్ గుప్తా, సత్య నారాయణమూర్తి పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన తాండ వాసులు
- నాట్కో కార్మికుల పర్మినెంట్ విషయం యాజమాన్యంతో మాట్లాడతా
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ 26( జనం సాక్షి) :** మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో లో బుధవారం జరిగిన కోట మైసమ్మ దేవాలయ వార్షికోత్సవ పూజల్లో పాల్గొనడానికి వెళ్తున్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మార్గమధ్యంలో చాకలి దాని గుట్ట తాండ తాజా మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్మికులు ఘన స్వాగతం పలికారు. జనం నచ్చిన.. మెచ్చిన జనహృదయనేత ఎమ్మెల్యే శంకర్ చాకలి దాని గుట్ట తండా చేరుకోగానే అభిమానులు పూల బోకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తండాల అభివృద్ధికి కట్టుబడి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వంలో తాండాలు ఎంత అభివృద్ధి చెందుతాయని గతంలో కూడా గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం నాట్కో పరిశ్రమలోపనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలను ఎమ్మెల్యే ముందు వినిపిస్తూ తమకు న్యాయం జరిగేలా చూడమని ఎమ్మెల్యే ముందు గోడు వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, పారిశ్రామికవేత గోవర్ధన్ గౌడ్, ముడవత్ తులసిరాం, జాంప, బిచ్యా నాయక్ ,జటావత్ లక్ష్మణ్ నాయక్ , నాట్కో ఫార్మా కార్మికులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు సీజ్ చేసిన పోలీసులు



2

## మహిళలు స్వయం శక్తితో ఎదగాలి : ఎమ్మెల్యే మల్లారెడ్డి :




2

కుట్టు మిషన్ పంపిణీలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

# ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు




ఇదంతా ఈ ఆరు నెలల్లోనే జరిగింది. వెనువెంటనే ఎలక్షన్ కోడ్ రావడం వల్ల ఈ అక్రమ నిర్మాణాలకు తెర లేపారు. గ్రేటర్ హైదరాబాద్ కూకట్ పల్లి జోనల్ లోని అల్వాల్ లో భారీగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు.ఆరు నెలల్లో బిల్డింగ్ నిర్మాణాలు పూర్తి చేసి వాటిని వ్యాపార సముదాయాలుగా మార్చి వాటిలో వ్యాపారాలు సైతం నిర్వహించడం విస్మయానికి గురిచేస్తుంది.ప్రధాన రహదారుల వెంటనే ఈ అక్రమ నిర్మాణాలను చేపట్టినా మున్సిపల్ అధికారులు వీటి వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అక్రమ నిర్మాణదారుల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా మారింది. ఓల్డ్ అల్వాల్ ఐజీ స్టాచ్యు ముందు గోకుల్ ఆర్కేడ్ పేరుతో అక్రమ సెల్లార్ తో కూడిన నాలుగు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. సెల్లార్ లో, మొదటి అంతస్తులో వ్యాపార సముదాయాలు నిర్మించారు. ప్రస్తుతం సెల్లార్‌లో అక్రమంగా నిర్మించిన వ్యాపార సముదాయాలను అద్దె కి తీసుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఓల్డ్ అల్వాల్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ ఓల్డ్ అల్వాల్ నుండి సుచిత్ర వెళ్లే రోడ్ పక్కన ఎల్ అండ్ జి ఆర్కేడ్ అనే పేరుతో నిబంధనలకు విరుద్ధంగా నాలుగు అంతస్తుల భవనాన్ని నిర్మించారు.మొదటి అంతస్తులో వ్యాపార సముదాయాలను నిర్మించి వ్యాపారాలు సాగిస్తున్నారు.ఇవి ఈ ఆరు నెలల్లో మాత్రమే వెలిసిన భవంతులకు మచ్చు తునకలుగా చెప్పుకోవచ్చు. ఇలాంటి అక్రమ నిర్మాణాల మీద ఎన్ని ఫిర్యాదులు వచ్చినా కూడా అధికారులు నోటీసులు ఇచ్చి ఊరుకోవడంతో అక్రమ నిర్మాణదారులు చెలరేగిపోతున్నారు.

**నోటీసులు ఇచ్చాము, ఎన్ఫోర్స్ మెంట్ వారికి కూడా పంపాము -టౌన్ ప్లానింగ్ డిసిపి కె. సాంబయ్య, అల్వాల్**

అక్రమ నిర్మాణాలు ఎవరు చేపట్టినా ఊరుకునేది లేదు.ఈ అక్రమ నిర్మాణాలు ఎలక్షన్ సమయంలో జరిగాయి. వీటిని మేము గురించి వారికి రెండు నోటీసులను ఇదివరకే ఇచ్చాము. కూల్చివేతల కోసం ఎన్ఫోర్స్ మెంట్ వారికి కూడా పంపడం జరిగింది.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు సీజ్ చేసిన పోలీసులు

**ఇబ్రహీంపట్నం, జూన్ 26 ( జనం సాక్షి ):** అనుమతులేవీ లేకుండా టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిని పోలీసులు పట్టుకున్నారు. ఈనెల 25న రాత్రి మంగళ్ళపల్లి నుండి కొంగర వెళ్లే దారిలో కొందరు వ్యక్తులు టిప్పర్లలో అక్రమంగా మట్టిని తరలిస్తుండగా ఇబ్రహీంపట్నం పోలీసులు మంగళపల్లి ఎక్స్ రోడ్ వద్ద (టీఎస్ 15 యుడి 0360), (టీఎస్ 25 టీ 3559), (కేఏ 36 సి 3790), (టీఎస్ 05 యుఏ 1122) టిప్పర్లను నిలిపివేసి వ్యక్తులను పోలీసులు నిలిపి విచారించారు. టిప్పర్లలో మట్టిని ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తరలిస్తున్నారో పోలీసులు అడిగి తెలుసుకోగా.. కొండమల్లేపల్లి నుంచి కొంగరకు మట్టిని తరలిస్తున్నట్లు చెప్పారని పోలీసులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండానే టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టిని రైతుల అవసరాల సాకుతో ప్రైవేటు ప్రభుత్వ భూములను కొల్లగొట్టి తరలించుకుపోతున్నారని పెద్దల అండదండలతోనే అనుమతులేవి లేకుండానే అక్రమంగా ధనార్జనకు పాల్పడుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. పట్టుబడిన మట్టి టిప్పర్లను మట్టితో సహా పిఎస్ కు తరలించి అక్కడితో టిప్పర్లను తహసిల్దార్ ముందు హాజరు పరిచినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## మహిళలు స్వయం శక్తితో ఎదగాలి : ఎమ్మెల్యే మల్లారెడ్డి

**శామీర్ పేట్ (జనంసాక్షి ):** మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లా రెడ్డి అన్నారు. బుధవారం శామీర్ పెట్ మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామం లోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన కుట్టు మిషన్ల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మహిళాలు స్వశక్తి తో ఆర్ధికంగా ఎదగాలని ఎస్సి కార్పొ రేషన్ మరియు ప్రో ఫ్యాషన్, అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శామీర్ పెట్ మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామా నికి చెందిన 70మంది మహిళలకు దాదాపు 3నెలలు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు .ఈ కార్య క్రమంలో అభయ, ప్రో ఫాషన్ నిర్వాహ కులు ఉషారాణి, సుచిత్ర,ఎంపీపీ ఎల్లు భాయి బాబు , జడ్పీటీసీ అనిత లాలయ్య ,ఎంపీడీఓ మమత భాయి, ఎంపీటీసీ ఇందిరా రాజిరెడ్డి,కో అప్షన్ సభ్యులు,మాజీ సర్పంచ్లు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బి ఎన్ ఆర్, వంగ వెంకట్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ అధికారు లు, అభయ ఫౌండేషన్ సభ్యులు,తది తరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డిసిపి : కే.సురేష్ కుమార్



**జగద్గిరిగుట్ట జూన్26(జనం సాక్షి):** ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలీస్ సేవలు అందించాలని బాలానగర్ జోన్ డిసిపి కే.సురేష్ కుమార్ పోలీస్ సిబ్బందికి సూచించారు.ఈ మేరకు బుధవారం సాయంత్రం సైబరాబాద్ కమిషనరేట్ లోని బాలనగర్ జోన్ పరిధి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ను ఏసీపీ.హనుమంతరావు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని పలు రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలను సిఐ క్రాంతికుమార్ , పోలీస్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన సేవలు అందించి వారికి తగిన న్యాయం జరిగే విధంగా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఫిర్యాదులు తొందరగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడ రాజీ పడవద్దని తెలిపారు. నేరాలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సూచనలు చేశారు.ముఖ్యంగా బస్టాండ్లు ప్రధాన కూడళ్ళు తదితర ప్రాంతాల్లో పోలీస్ నిఘ ఏర్పాటు చేయాలని విధిగా వాహనాలను తనిఖీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## థాయ్ బజార్ వేలం పాట

**బషీరాబాద్, జూలై 26 (జనం సాక్షి)** మండల కేంద్రంలో థాయ్ బజార్ వేలం పాట ఎంపీడీవో కే.రాఘవులు,ఎంపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి జయకర్ ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరం గ్రామ పంచాయతి థాయ్ బజార్ వేలం పాట,వారం వారి కూరగాయల సంత బహిరంగ వేలము బుధవారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయం లో నిర్వహించగా రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన మహబూబ్ సాబ్ తండ్రి మౌలానా సాబ్ రూ. 4,12,700 వేలం పాట పాడి దక్కించుకున్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కొడంగల్ జూన్26(జనం సాక్షి):** కొడంగల్ సబ్‌స్టేషన్‌లో కొత్త 8.0 యంవి ఎ, పీటీఆర్ను ఏర్పాటు చేయడం వల్ల కొడంగల్ పట్టణం, పర్సాపూర్, గుండ్ల కుంట, పాత కొడంగల్, ఖుల్నాపూర్, చిట్లపల్లి,ఐ నాంపల్లి,ఖాజా అహ్మద్‌పల్లి, ఊడిమేశ్వరం తదితర ప్రాంతాల్లో తేదీ 27,28 రోజులలో లైన్ క్లియరెన్స్ కోసం అప్పుడప్పుడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలియజేసారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కొడంగల్ ఏడీఈ నవీన్ కుమార్ కోరారు.

## మోమిన్ పేట సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి



**మోమిన్ పేట జూలై 26( జనం సాక్షి) :** మోమిన్ పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన బండ విష్ణు వర్ధన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని డిసిసిబి చైర్మన్ సత్తయ్య పేర్కొన్నారు ఉమ్మడి రంగారెడ్డిజిల్లాలో మోమిన్ పేట్ వ్యవసాయ సహకార సంఘం ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా బుధవారం హైదరాబాద్ లో జరిగిన మహాజన సభలో డిసిసిబి.చైర్మన్ సత్తయ్య ఆధ్వర్యంలో పి ఎ సి ఎస్ చైర్మన్ బి.విష్ణువర్ధన్ రెడ్డి ని సన్మానించడం జరిగింది.మీరు ఇంక ఉన్నత శిఖరాలను అదిరోహించి ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన శృతించారు నష్టాల బాటలో ఉన్న మోమిన్ పేట సహకార సంఘం లాభాల బాటలోకి రావడానికి ఎంతో కృషి చేసిన సభ్యుల సహకారంతో బండ విష్ణువర్ధన్ రెడ్డి ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్లు డిసిసిబి జనరల్ మేనేజర్ మేనేజర్లు జిల్లాలోని అన్ని బ్రాంచీల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు

## నవాబుపేట మండల కేంద్రంలో జరిగిన వివాహా వేడుకల్లో పాల్గొన్న తీవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్



**నవాబుపేట జూన్ 26 (జనం సాక్షి):** నవాబు పేట మండలం శ్రీ సాయి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుగుతున్న వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్ మరియు మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ నరసింహారెడ్డి మల్లారెడ్డి మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు



**కల్వాల్/తలకొండపల్లి జూన్ 26(జనంసాక్షి):** తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన ధనుగుల కృష్ణయ్య (45)మాజీ వార్డు మెంబర్.బుధవారం ఉదయం హైదరాబాదులోని ఓవైసీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న నాయకులు మృతునికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మృతుని దహన సంస్కారాల నిమిత్తం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి భగవాన్ రెడ్డి,రూ,3వేలు,తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,రూ 3,వేలు,మెదక్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి విజేందర్ రెడ్డి,రూ,5,వేలు,శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి,రూ,4 వేలు,కాంగ్రెస్ మండలాధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి రూ,3 వేలు,మాజీ సర్పంచ్ చంద్రయ్య,రూ,2 వేలు,కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణయ్య గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే వాడని అకస్మాత్తుగా మరణించడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు.కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా నిలిచి ఆదుకుంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏమిరెడ్డి రవికిరణ్ రెడ్డి,తడిసిన ప్రదీప్ రెడ్డి,తిర్మణి నరేందర్ గౌడ్,మాదుగుల రామస్వామి,మాజీ సర్పంచ్ బాల మైసయ్య,మల్లమ్మ,కాళ్ల మహేష్ జాజాల నరేష్,మాజీ ఉప సర్పంచ్ రాంరెడ్డి,దుద్దు స్వామి, మల్లేష్, మల్లయ్య, శ్రీను, యాదగిరి, లక్ష్మీనారాయణ, జంగయ్య రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశనుండే సరైన నిర్ణయం తీసుకోవాలి





- ప్రతి నిర్ణయం మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది
- సీయస్‌బి ఐఎఎస్ అకాడమీ ప్రముఖురాలు ఎం. బాలలత

**తాండూరు జూన్ 26(జనంసాక్షి) :** విద్యార్థి దశనుండే సరైన నిర్ణయం తీసుకోవాలని అప్పుడే జీవితంలో రాణి స్తారని సీ.యస్.బి ఐ.ఎ.ఎస్ అకాడమీ ప్రముఖురాలు ఎం. బాలలత పేర్కొన్నారు. బుధవారం తాండూర్ నియోజక వర్గంలో విద్యార్థిని విద్యార్థులకు చదువు, ఉద్యోగాల పట్ల బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జీవితంలో ఎలా ఎదగాలి అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీ.యస్.బి ఐ.ఎ.ఎస్ అకాడమీ ప్రముకురాలు ఎం. బాలలత హాజరై మాట్లాడుతూ భవిష్యత్తు ప్రణాళిక ఆచరించాల్సిన నియమాలు విద్యార్థులను ప్రోత్సహించడం వంటి అంశాలను వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు తీసుకునే ప్రతి నిర్ణయం మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంద న్నారు. కావున ప్రతిది చాలా నైపుణ్యంతో ఆచరించాలన్నారు.

అనంతరం బుయ్యని సరళా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థీ దశనుండే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యతోనే సమాజంలో ఉన్నత విలువలు లబిస్తాయన్నారు. నేటి సమాజంలో మహిళలు ఇంటింటికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాండూరు డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి ,ఉపాధ్యాయులు, అధ్యాపకులు,విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసిన చైర్ పర్సన్ స్వప్న

### మొక్కను అందజేసి శుభాకాంక్షలు



**తాండూరు జూన్ 26(జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా మున్సిపల్ 36 వార్డుల లో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపాలని వెల్లడించారు. అదేవిధంగా పలు సమస్యలపైన చర్చించడం జరిగిందన్నారు

## గ్రేటర్ లోనే శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే అరికెపూడి



**శేరిలింగంపల్లి, జూన్ 26 (జనం సాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దడంద్వారా గ్రేటర్ హైద రాబాద్ పరిధిలోనే ఒక మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ధీమాను వ్యక్తం చేశారు. ఈ మేరకు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి బుధవారం ఖాజాగూడ నుండి రాయదుర్గం వరకు విస్తరించ తలపెట్టిన 120 ఫీట్ల రోడ్డు పనులకు సంబంధించి రూపొందించిన కార్యాచరణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొమిరిశెట్టితో కలిసి ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ పరిధి ఖాజాగూడ ప్రధాన రహదారి నుండి రాయదుర్గం వరకు చిత్రపురి కాలనీ మీదుగా నూతనంగా చేపట్టబోయే 120 ఫీట్ల లింక్ రోడ్డు పనులను తాము టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీ వాసులకు, వాహనదారులకు పనులు కొనసాగుతున్న సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా అందరికీ ఆమోదయోగ్యమైన లింక్ రోడ్డు ను ఏర్పాటు చేయనున్నామని, ఈ లింక్ రోడ్డు ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగి సమయం ఆదా అవుతుందన్నారు. లింక్ రోడ్డు పనులు త్వరలోనే చేపట్టి ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి సాంత్వన చేకూరేల చేస్తామని, ప్రథమ ప్రధాన్యతగా గుర్తించి వెంటనే లింక్ రోడ్డు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. మెరుగైన జీవన ప్రమాణాలకోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం బిఆర్ఎస్ పార్టీ తమ ప్రభుత్వం హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యూహాత్మక రహదార్ల అభివృద్ధి ప్రాజెక్ట్ (ఎస్ఆర్డిపి) మరియు హెచ్ఆర్డిసిఎల్ ప్రాజెక్ట్ లద్వారా హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి బ్రహ్మాండమైన ఫ్లై ఓవర్ లు, అండర్ పాస్ లు, లింక్ రోడ్లు వేయడం జరిగిందని గుర్తుచేశారు. అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఎక్కడా పనులు ఆపకుండా అక్కడక్కడ వివాదాస్పద పరిస్థితులు, స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అనేక అభివృద్ధి చేయడమంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటిగా చరిత్రగా చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, ఎమ్మెల్యేగా తనకు గౌరవంగా ఉందని చెప్పడానికి చాల సంతోషిస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిటీ ప్లానర్ గణపతి, టిపిఎస్ రవీందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామరాజు, సాయి వైభవ్ కాలనీ ప్రెసిడెంట్ పద్మావతి, సుజిత్, సత్యనారాయణ, శ్రీనివాస్, అశోక్, రాజు, సరస్వతీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఏబివిపి చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్

**చేవెళ్ల, జూన్ 26 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఈరోజు ఏబీవిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా బుధవారం నాడు చేవెళ్ల మండలంలో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబివిపి చేవెళ్ల నగర కార్యదర్శి రాఘవేందర్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందు అని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలు ప్రారంభం అయి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు.ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్య వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో, ప్రదీప్, ప్రేమ్, శివ, శ్రీనాథ్, రేవంత్, శివ, ఆనంద్, మహేష్ శ్రీనివాస్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## నాపరాతి గనులకు అనుమతులు తప్పనిసరి



**బషీరాబాద్,జూన్ 26 (జనంసాక్షి) :** బషీరాబాద్ మండల పరిధిలో ఎక్మాయి గ్రామంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆర్.ఐ రాకేష్ వెళ్లి ప్రభుత్వ భూమి 147 సర్వే నంబర్ లో అనుమతులు లేకుండా నాపరాతి గనులు నడపరాదని,అనుమతి లేకుండా నడిపితే చర్యలు తప్పవని,ఇప్పటి వరకు కొంతమంది అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారని,మిగతావారు కూడా అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని గనుల యజమానులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ సర్వేయర్ బక్కు ప్రభు,గనుల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాల మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు : చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి



**చేవెళ్ల,జూన్ 26 (జనంసాక్షి)** విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాల మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రములో వివేకానంద జూనియర్ కళాశాలలో బుధవారం సీఐ లక్ష్మారెడ్డి, ఎస్ఐ ప్రదీప్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాదక ద్రవ్యాలు అలవాటు పడిన యువకుల్లో కొందరు జైలు పాలైయ్యారని, మరికొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వారికి తెలియజేశారు. విద్యార్థులు ఇలాంటి చెడు బానిసలకు అలవాట్లు కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా వాటిని కలిగిఉన్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల, జూన్ 26 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో సాయిరాం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ...గ్రామపంచాయతీ కార్మికులకు సమయానికి జీతాలు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా జూన్ మాసం పిల్లల చదువులు పుస్తకాలు కుటుంబ నిర్వహణ ఇలా అనేక ఖర్చులు ఉన్నాయని, ప్రభుత్వం మాత్రం గ్రామ పంచాయతీ కార్మికులకు సమయానికి వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు 51 జీవో ప్రకారం 9,500 వేతనం, గుర్తింపు కార్డులు, సబ్బులు, నూనెలు ఇవ్వని పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 26000 నిర్ణయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రత్నం, చేవెళ్ల మండల అధ్యక్షులు నరసింహ, మొయినాబాద్ మండల అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, షాబాద్ మండల అధ్యక్షులు సత్తయ్య, ఉపాధ్యక్షులు నరసింహ, సుధాకర్, మహిళా కన్వీనర్ కవిత, ఉమా భాస్కర్, యాదయ్య, చిట్టి, అర్జున్, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వైఆర్జీ కేర్ సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియం

### ప్రకటించిన వైఆర్జిఎంఈఆర్ఎఫ్ మేనేజింగ్ ట్రస్టీ సునీల్ సుహాస్ సోలమన్



**ఖైరతాబాద్, జూన్ 26 (జనం సాక్షి) :** వైఆర్ గైతోం డే మెడికల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (వైఆర్జిఎంఈఆర్ఎఫ్ ) యొక్క యూనిట్ అయిన వైఆర్ జీకేర్ సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియంను నిర్వహించనున్నట్టు వైఆర్జిఎం ఈఆర్ఎఫ్ మేనేజింగ్ ట్రస్టీ సునీల్ సుహాస్ సోల మన్ ప్రకటించారు. ఈ సింపోజియం పద్మశ్రీ డాక్టర్ సునీతి సోలమన్, వైఆర్జిఎంఈఆర్ఎఫ్ వ్యవస్థాపక ధర్మకర్త ఆరోగ్య సంరక్షణకు ఆమె చేసిన సేవలకు స్మారక చిహ్నంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఈవెంట్ విశిష్ట అతిథులు, సహకారులు, కమ్యూ నిటీ నాయకులు ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ఆమె జీవితాన్ని జరుపుకోవడానికి ప్రజారోగ్య పరిశోధనలో ప్రస్తుత పురోగతుల గురించి ఈ సమావేశంలో చర్చిస్తారన్నారు.సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియంలో జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీ(జిహెచ్ యు)లోని స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ గ్రెగొరీ లూకాస్, గుప్తా-క్లిన్స్కి ఇండియా ఇన్స్టిట్యూట్ కో-చైర్ డాక్టర్ అమిత గుప్తా ప్రజెంటేషన్‌ను ప్రదర్శిస్తారన్నారు. భారత దేశానికి ఇన్స్టిట్యూట్ యొక్క నిబద్ధత. దీని తర్వాత కోవిడ్-19 నుండి పాఠాలపై ప్యానెల్ చర్చ జరుగుతుంది, ఇక్కడ జిహెచ్యూ, అబాట్ లాబొరేటరీల నిపుణులు, క్లినికల్ ప్రోటోకాల్‌లను స్థాపించడం, సామాజికంగా దూరమైన ప్రపంచంలో పరిశోధనలు చేయడం భవిష్యత్తులో వచ్చే అంటు వ్యాధులకు సంబంధించిన డయాగ్నోస్టిక్‌లను అభివృద్ధి చేయడం వంటి కీలకమైన అంశాలను కవర్ చేస్తారని తెలిపారు. మరింత సమాచారం కోసం డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ వై ఆర్ జీ కేర్ డాట్ ఓఆర్జిని సందర్శించాల్సిందిగా కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

- విద్యా హక్కు చట్టం అమల్లో తేవాలి.
- విద్యాశాఖ మంత్రి నీ నియమించాలి.
- తాండూర్ పట్టణంలో ఎబివిపి ఆధ్వర్యంలో బంద్ విజయవంతం
- ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు నర్సింలు




**తాండూరు జూన్ 26(జనంసాక్షి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తాండూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యా సంస్థల బంద్ పిలుపు మేరకు బుధవారం తాండూరు కేంద్రంలో పాఠశాలలు బంద్ విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భం గా ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు నర్సింలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ దాదాపు 6 నెలలు అవుతున్నా కూడా విద్యాశాఖ మంత్రినీ నియమించకపోవటం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వా లు మారుతా ఉన్న విద్యారంగ సమస్యలు మారడం లేదన్నారు.గత ప్రభుత్వం ఉన్నటువంటి సమస్యలే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మార్పు రాకపోవడం సిగ్గుచేటన్నారు. పాఠశాల లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలపైన నిత్యం విద్యార్థి పరిషత్ నుండి అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ప్పటికీ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేక సరిపడ అధ్యాపకులు లేక నానా అవస్థలు పడుతుంటే మరొకవైపు ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్నారని విమర్శించారు. ఇవేవీ పట్టించుకోనటువంటి ప్రభుత్వం కేవలం చర్యలు తీసుకుంటామంటూ హామీలు ఇస్తూ చేతులు దులుపుకుంటు ందన్నారు. అక్రమాలకు పాల్పడిన ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకుంటామంటూ, ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామంటూ హామీలు ఇస్తున్నారు.కాని అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టడంలో మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వ తీరును నిరసిస్తూ పాఠశాల బంద్ కు ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపునిచ్చిందని తెలియజేశారు.

**ఎబివిపి డిమాండ్స్**

ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు, లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాలపైన కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ గుర్తింపు మరియు నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి. వెంటనే డిఈఓ, ఎంఈఓ అధికారులను నియమించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అందజేస్తున్న మధ్యాహ్నభోజనం లో జరుగుతున్న అవకతవకలపైన విచారణ జరిపి, నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారులపైన చర్యలు తీసుకోవాలి మరియు విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. మెగా డీఎస్సీ ద్వారా 24 వేలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేయాలి.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలి.ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు పవన్, అజయ్, దినేష్, వంశీ, శ్రీకాంత్, చందు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ సర్వసభ సమావేశానికి హాజరైన జడ్పీ చైర్మన్,ఎమ్మెల్యే





**బషీరాబాద్,జూన్ 26 (జనం సాక్షి) :**

బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజున సాధారణ సర్వసభ సమావేశానికి జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,సభ అధ్యక్షులు ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ వివిధ శాఖలపై క్షుణ్ణంగా వివరాలు అడుగుతూ సభను ఉద్దేశించి ప్రసంగించారు.మండలానికి 13 కోట్ల నిధులతో అభివృద్ధి చేశామని, మరికొన్ని నిధులు తీసుకువచ్చి రోడ్లను వేయిస్తామని,ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నడపాలని,విద్యార్థులకు మెరిగైన విద్యను అందిస్తూ సకాలంలో పాఠ్యపుస్తకాలు,దుస్తులు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని స్టాఫ్ నర్సులను భర్తీ చేస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు.అదేవిధంగా ఎంపీటీసీల పదవి కాలం జూన్ 4వ తారీకుతో ముగియడంతో ఎంపీటీసీలకు శాలువా, పూలమాలతో సన్మానం చేశారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు 60 మందికి చెక్కులను పంపిణీ చేసి,మిగతా 40 చెక్కులను త్వరలోనే పంపిణీ చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దారు వై.వెంకటేశం, ఎంపీడీవో జే.రాఘవులు,వైస్ ఎంపీపీ జెడల అన్నపూర్ణ, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి,ఎంపిటిసిలు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

### గుండాల పిఏసిఎస్ చైర్మన్ నక్క బుచ్చిరెడ్డి



**చేవెళ్ల,జూన్ 26 (జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేదలకు సేవచేయడం అభినందనీయమని గుండాల పిఏసిఎస్ చైర్మన్ నక్క బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామంలో పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో 360 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశారు. వైద్యంతో పాటు కొందరికి గుండె, కిడ్నీ, నరాల సంబంధిత పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి వైద్య కళాశాల ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగంలో రాణించాలి

### నియోజకవర్గ టి యు డబ్ల్యూ జే అధ్యక్షులు జి. అశోక్ కుమార్



**తాండూరు జూన్ 26(జనంసాక్షి) :** నేటి యువత స్వయం ఉపాధి రంగంలో రాణించి ఆర్థిక అభివృద్ధి సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని నియోజకవర్గ టి యు డబ్ల్యూ జే అధ్యక్షులు జి .అశోక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం తాండూర్ పట్టణం బస్టాండ్ సమీపంలో బోయిని రాజు మరియు ప్రవీణ్ కుమార్ ఏర్పాటు చేసుకున్న హాట్ అండ్ కోల్డ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత వివిధ రంగాల్లోని వ్యాపార మెలకువలను తెలుసుకొని వ్యాపారాలను ప్రారంభించుకొని ఆర్థిక స్వావలంబన చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శివశంకర్ ,కుమార్, వంశీ, రాజు, నరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



**బషీరాబాద్,జూన్ 26 (జనం సాక్షి)** మండల కేంద్రంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ జన్మదిన వేడుకలకు జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శాల్వా, పూలమాలతో సన్మానం చేసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,మాజీ మండల అధ్యక్షులు రాము నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్,లక్ష్మన్ రావు, మాధవరెడ్డి,మాణిక్ రెడ్డి,వడ్డే శ్రీనివాస్,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్‌హెచ్‌ఓ నాగరాజుకి శుభాకాంక్షలు తెలిపిన పల్లె పాండు గౌడ్, వజ్రాజు రవీంద్ర చారి

**మహేశ్వరం, జూన్ 26 (జనం సాక్షి)**

మీర్పేట్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న నాగరాజ్ కి మీర్పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్ బీసీ ఫెడరేషన్ కులాల మహేశ్వరం కాంసెన్సీ ఇన్చార్జి వజ్రో జూ రవీంద్రాచారి ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌ఓ నాగరాజుకి పూల బోకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ నాగరాజ్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ నెంబర్ జటావత్ రవి నాయక్, నక్క బాలకృష్ణ గౌడ్గం,డికోట అంజయ్య, నాని తదితరులు పాల్గొన్నారు

# ఏబీవీపి ఆద్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతం

**ఇబ్రహీంపట్నం, జూన్ 26(జనం సాక్షి)**
రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని,ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఈరోజు ఏబీవిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది.దీనిలో భాగంగా ఈ రోజు యాచారం,ఇబ్రహీంపట్నం, మంచల్,బొంగులూరు ప్రాంతల్లో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపి గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ. సంజీవ రెడ్డి మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలు ప్రారంభం అయి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని,ప్రభుత్వ పాఠశాలల్లో కనీస,మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు.ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్కలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థ లకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా,ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని,ప్రభుత్వ



నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం,షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస,మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని,ఒక్క ఎంఈవో కు నాలుగేసి మండలాలు ఇంచర్జులుగా ఉన్నారని వారు ఏ మండలం లొ సరిగ్గా విధులు నిర్వహించడం లేదు అని అన్నారు,ఖాళీగా ఉన్న డీఈవో,ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్,పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగోని. శివ కృష్ణ,జగదీష్,మించ సందీప్,నగర కార్యదర్శి మహేందర్,పవన్, రవితేజ,గణేష్, శ్రీకాంత,రాఘవ్,కార్తీక్, ప్రశాంత్,మనీ,గణేష్,ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలి

**బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తాండ్ర నరేష్**

**తాండూరు జూన్ 26(జనంసాక్షి) :**
రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి ని నియమించాలని బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తాండ్ర నరేష్ పేర్కొన్నారు. బుధవారం బీజేవైఎం ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తాండ్ర నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.విద్య సంస్థలు ప్రారంభం అయినప్పటికి విద్య శాఖ మంత్రిని నియమించకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన లోపం అని ఏద్దేవా చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచోకొని విద్యాశాఖకు మంత్రిని నియమించాలని కోరారు. ఎన్నికలో ఏన్నో మాయమాటలు చెప్పి మోసపురితమైన వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ఆరు నెలలు గడుస్తున్నా విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం ఎంత వరకు సమంజసని ప్రశ్నించారు దిశ నిర్దేశం చేయాల్సిన ఆ



శాఖకు మంత్రి లేకపోవడం వల్ల సమయనుకూలంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని వెల్లడించారు రానున్న అన్ని పరీక్షలు నిర్వహించడంతో పాటు పలు జాతీయ రాష్ట్ర పరీక్షలు పటిష్టంగా నిర్వహించవలసి ఉంటుంది.ఇందుకు విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించలని డిమాండ్ చేశారు లేని యెడల బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న రాష్ట్ర ప్రభుత్వం పై ఉద్యమలు చేయడానికి సిద్దంగా ఉన్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం ఉపాధ్యక్షులు రాఘవేందర్, అంబదాస్, అశోక్, శ్రీనివాస్,ఆదర్శ్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆదిభట్ల కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జూన్ 26(జనం సాక్షి)**
గుడ్ మార్నింగ్ ఆదిభట్ల కార్యక్రమం లో భాగంగా బుధవారం ఉదయం , ఆదిభట్లలో పర్యటించిన మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్ర, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వార్డులలో వివిధ శాఖల అధికారులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కావలసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తింప చేస్తామని అన్నారు. ఆదిభట్ల బస్ స్టాప్ పరిసర ప్రాంతాలలో కొన్ని సంవత్సరాల నుండి పేరుకుపోయిన చెత్తను శుభ్రపరిచి అనంతరం గ్రామంలోని ఆదిభట్ల స్మశాన వాటికకు నిధులు కేటాయించారు మరియు ఎస్సీ స్మశాన వాటికకు మరమ్మత్తు పనుల కోసం 20 లక్షల రూపాయలను కేటాయించారు, ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని అన్నారు, ప్రజల సౌకర్యార్థం వీధి దీపాలు,త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థను కావలసిన చోట తక్షణమే



ఏర్పాటు చేస్తామని తెలిపారు,వర్షాకాలం ప్రారంభమైంది కాబట్టి డ్రైనేజీ చెత్తాచెదారం ఉన్నచోట వాటిని వెంటనే తొలగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, కమిషనర్ బాలకృష్ణ,డి ఈ శిల్పా ,కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు నాయకులు సాంబయ్య గౌడ్,భూపతి గల రాజు, పాండురంగారెడ్డి, సాయిబాబా గౌడ్, రజనీకాంత్ గౌడ్, నరసింహ, వెంకటయ్య,కృష్ణ, మరియు పెద్ద ఎత్తున గ్రామా యువకులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి :ఎంపీటీసీ కావలి శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం, జూన్ 26(జనం సాక్షి)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆరుట్ల ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ అన్నారు. బుధవారం రోజున అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న ఆరుట్ల గ్రామానికి చెందిన మార అంజయ్య కూతురు వనజ కు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి లో భాగంగా మంజూరైన 2,50,000 రూపాయల ఎల్ ఓ సి ని ఆరుట్ల ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ చేతుల మీదుగా



అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సుంకరి పాండరీనాథ్, అనంగళ్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాషయ్య, కార్యదర్శి దాసరమోని రమేష్, నాయకులు గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్, అంతటి రాజుగౌడ్, సాతిరి ఎల్లేశ్, ఎన్నిధుల సురేష్, మానిపాటి వెంకటేష్, లచ్చగారి జంగారెడ్డి, కొల్లోజు సత్యం, మార పర్వతాలు, జీలమోని శ్రీనివాస్, ఆర్ల మల్లేష్, మాడపాకుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# కరాటే నేర్చుకోవడం వలన శారీరక దారుఢ్యం తో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ జూన్ 26 (జనం సాక్షి) :**
కరాటేను నేర్చుకోవడం వలన శారీరక దారుఢ్యంతోపాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. బుధవారం స్పాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా వారు ఎమ్మెల్యే వివేకానందకు గౌరవ బ్లాక్ బెల్ట్, గ్రాండ్ మాస్టర్ చ్యూ చూ సూట్ మెమోరియల్ సేవ అవార్డుతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్పాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు తనకు అవార్డుకు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు విద్యతోపాటు శాలురకదారుఢ్యం కోసం కరాటేను విధిగా నేర్చుకోవాలని ఆయన సూచించారు. కరాటే నేర్చుకోవడం వలన కేవలం శారీరకదారుడియమే కాదు ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించవచ్చు అన్నారు. యాంత్రిక జీవనంలో ప్రతి ఒక్కరూ వ్యాయామాన్ని తప్పనిసరిగా చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ సలీం, జావిద్ బేగ్, మాస్టర్లు మీర్జా రషీద్ బేగ్ ,కాజా పాషా, షోయాబ్ బేగ్, ఎండి బషీర్, సమీర్ బేగ్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయరామరెడ్డి, రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, మక్సుద్ భాయ్, ఇబ్రహీం ఖాన్, ఫిరోజ్, సిద్ధికి, మోయేజ్బాయ్, మహమ్మద్ యూసుఫ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# యువత మత్తు వేసనాలకు బానిస కావద్దు

**అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ**


**డిఎస్పీ బాలకృష్ణారెడ్డి**



**తాండూరు జూన్ 26(జనంసాక్షి) :** యువత మత్తు వేసనాలకు బానిసై చెడు మార్గంలో పయనిస్తున్నారని డిఎస్పీ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం తాండూరు పట్టణంలో ని అంబేద్కర్ చౌక్ నుండి ఇందిర చౌక్ వరకు డిఎస్పీబాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వివిధ విద్యా సంస్థల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు .అనంతరం ఇందిరా చౌక్ లో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డిఎస్పీ బాలకృష్ణారెడ్డి. మాట్లాడు తూ యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే ఆనర్ధా నుంచే అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసై యువత చిత్ర విచిత్రమైన పనులు చేస్తున్నారని తెలిపారు. వారి శరీరం వారి ఆదినంలో ఉండదని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. జీవితంలో మంచి లక్ష్యాలను అధిరోహించాలని సూచించారు.మత్తు పదార్థాలు సేవించిన అమ్మిన కలిగి ఉన్న కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలని వెల్లడించారు. మత్తు పదార్థాలకు బానిసైతే జీవితంలో కోలుకొని అనర్థాలు చోటు చేసుకుంటారని తెలిపారు. నియోజకవర్గంలో మత్తు పదార్థాలు ఎవరైనా సరే అమ్మిన కొనుగోలు చేసిన సమాచారం ఇవ్వాలని, దీనికి గాను ప్రత్యేక కంట్రోల్ నంబర్ ఏర్పాటు చేశామని కంట్రోల్ రూమ్ నెంబర్ 871267111 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సంతోష్ కుమార్, రూరల్ సిఐ ఆశోక్ కుమార్ ,పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ ఉన్నతమైనది

**కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ.**



**దోమ జూన్ 26(జనం సాక్షి) :** దోమ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రైమరీ స్కూల్లి విద్యార్థులకు ఒక సంవత్సరమునకు అవసరమయ్యే నోట్ బుక్స్ మరియు ఇతర వస్తువులను ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేసి, విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రమేష్ యాదవ్,దోమ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు ఆంజనేయులు గౌడ్,వెంకటేష్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు నిర్మల,మాజీ వార్డ్ మెంబర్ రమేష్,మోత్కూర్ గ్రామస్తులు సుజాత,మానెమ్మ, లింగయ్య,వెంకటయ్య,పాఠశాల యాజమాన్యం మరియు పాల్గొన్నారు.